www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

SIDDIPET POWER
TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి: 01 | సంచిక: 27 | హైదరాబాద్ | బుధవారం | 16-04-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం!

- నోవాటెల్‌లో లిఫ్ట్ ఓవర్ వెయిట్
- సీఎంను వేరే లిఫ్ట్‌లో పంపిన సిబ్బంది

**హైదరాబాద్, ఏప్రిల్ 13(సిద్దిపేట పవర్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో పెనుప్రమాదం తప్పింది. హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో సీఎం రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్టులో స్వల్ప అంతరాయం ఏర్పడింది. వాస్తవానికి 8 మంది ఎక్కాల్సిన లిఫ్టులో.. ఏకంగా 13 మంది ఎక్కడంతో.. ఓవర్ వెయిట్ కారణంగా ఆ లిఫ్ట మొరాయించింది. ఎక్కువమంది ఎక్కడంతో ఉండాల్సిన ఎత్తుకంటే కిందికి లిఫ్ట్ దిగినట్లు సమాచారం. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు, హోటల్ సిబ్బంది... లిఫ్ట్ ఓపెన్ చేసి సీఎం రేవంత్ రెడ్డిని వేరే లిఫ్టులో పంపారు.



## కాంగ్రెస్‌ను మేము కూల్చబోము..

### కానీ మళ్లీ అధికారంలోకి మేమే వస్తాం

కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని ప్రజల ఆకాంక్ష: కొత్త ప్రభాకర్
కాంగ్రెస్పై విమర్శలు
బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్న ధీమా
లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం – కాంగ్రెస్ మంత్రులకు సవాల్


2

# బరాబర్ పింక్ బుక్కులో వాళ్ల పేర్లను రాసుకుంటాం


బీఆర్ఎస్ రజతోత్సవ సభ పై బెదిరింపులు - కవిత ఘాటు వ్యాఖ్యలు
కాంగ్రెస్ హామీలు మోసం – గ్యారెంటీ కార్డులపై కవిత విమర్శలు
"భయపడేది లేరు... వదిలిపెట్టేది లేదు" - రాజకీయ ప్రత్యర్థులకు కవిత హెచ్చరిక

**హైదరాబాద్, ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంతమంది ఫోన్ చేసి బెదిరిస్తున్నట్లు సమాచారం ఉందని ఆమె చెప్పారు. "ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం," అంటూ హెచ్చరించారు. బెదిరింపులకు పాల్పడే వారిని వదిలిపెట్టేది లేదని, పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వారిని క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కవిత, కాంగ్రెస్ నాయకులపై కూడా విమర్శల వర్షం కురిపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే

మిగతా 2వ పేజీలో..





## కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు

02

## రాష్ట్ర విపత్తుగా వడదెబ్బ..

మరణిస్తే 4 లక్షల ఎక్స్‌గ్రేషియా..!


2

## దుబాయ్‌లో దారుణం..

పాకిస్తానీ చేతిలో తెలంగాణకు చెందిన ఇద్దరు హత్య

02

## గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా చలివేంద్రాల ఏర్పాటు..

గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటుతో
వేసవి దాహం తీర్చేందుకు చర్యలు
సీతక్క ఆదేశాల మేరకు
పీఆర్ఆర్డీ 8090 చలివేంద్రాలు ఏర్పాటు
ప్రత్యేక నిధుల కేటాయింపుతో
తాగునీటి సమస్యలకు పరిష్కారం


2

## "పార్టీ మారే ప్రసక్తే లేదు"

- ఊహాగానాలకు బ్రేక్ వేసిన జీవన్ రెడ్డి
- "నా సీనియారిటీకి గౌరవం లేదు, కానీ కాంగ్రెస్‌నే వదలను" – అసంతృప్తి వెలిబుచ్చిన జీవన్
- "చివరి 40 ఏళ్లుగా నేను అంటే కాంగ్రెస్" – తన పాత్రను గుర్తుచేసిన జీవన్ రెడ్డి


2



## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్

యువతకు
ఉద్యోగావకాశాలు
కల్పించడమే
ప్రభుత్వ లక్ష్యం
మంత్రి శ్రీధర్‌బాబు
వ్యాఖ్యలు

2

## కేసీఆర్ సూచనతోనే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు

మంత్రి పొంగులేటి

02

## మాతో కలిసి నడవండి.. బహుజన శక్తిని చాటి చెప్పండి

- సంక్షేమం , సామాజిక న్యాయం.. కాంగ్రెస్ పాలనలో చారిత్రాత్మక మార్పులు
- బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ దేశానికి మార్గదర్శకాలు
- బీఆర్ఎస్-బీజేపీ కుట్రలకు ప్రజలు బలి కాదన్న భట్టి


2

## కాంగ్రెస్‌లో కాక రేపిన జానా లేఖ.. మళ్లీ అటకెక్కిన క్యాబినెట్ విస్తరణ

జానారెడ్డి షాక్..
విస్తరణకు బ్రేక్!
ఫలించని అధిష్ఠానం
4+2 ఫార్ములా
ముసలం పుడుతుందని
సంకేతాలు
గళం విప్పుతున్న
ఆశావహ నేతలు


2

## ఎంపీ చామలకు సీఎం రేవంత్ సీరియస్ వార్నింగ్..

మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ కట్టుదిట్టమైన హెచ్చరిక
నియోజకవర్గ ప్రాజెక్టులకు సీఎం నుంచి పూర్తి మద్దతు హామీ
పార్టీ విజయంపై రేవంత్ రెడ్డి ఫోకస్ - ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం


2

## అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా?

- నేను పెట్టిన పోస్ట్ కు కట్టుబడి ఉన్నా..
- పునర్విభజన అంశం ప్రస్తుతం చర్చలో లేదు
- తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి


2

# కాంగ్రెస్‌ను మేము కూల్చబోము..

- కానీ మళ్లీ అధికారంలోకి మేమే వస్తాం
- కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని ప్రజల ఆకాంక్ష: కొత్త ప్రభాకర్
- కాంగ్రెస్పై విమర్శలు – బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్న ధీమా
- లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం – కాంగ్రెస్ మంత్రులకు సవాల్

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మరోసారి తన దూకుడు వ్యాఖ్యలతో హాట్ టాపిక్ అయ్యారు. మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, పార్టీ నేతలపై ఘాటుగా విరుచుకుపడ్డారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చమని మా నాయకుడు కేసీఆర్ ఎప్పుడూ చెప్పలేదు. అలాగే మేము కూడా ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశంతో లేము. ప్రజలు స్వయంగా నిర్ణయం తీసుకుంటారు. కొన్ని రోజుల్లో మళ్లీ అధికారంలోకి మేమే వస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.

"ప్రజలు, బిల్డర్లు, వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగా మా పార్టీకి విరాళాలు ఇస్తున్నారు. వారు తిరిగి BRS పార్టీ అధికారంలోకి రావాలని ఆశిస్తున్నారు. కేసీఆర్ గారే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు" అని కొత్త ప్రభాకర్ చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా స్పందించడాన్ని తప్పుపడిన కొత్త ప్రభాకర్ రెడ్డి, "మీకు మీ పార్టీపై నిజంగా నమ్మకం ఉంటే మా 10 మంది ఎమ్మెల్యేలను ఎందుకు చేర్చుకున్నారు? నేను చేసిన వ్యాఖ్యలకు పూర్తిగా కట్టుబడి ఉన్నాను. అవసరమైతే లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధంగా ఉన్నాను. కాంగ్రెస్ మంత్రులు కూడా అదే ధైర్యం చూపించగలరా?" అంటూ సవాల్ విసిరారు. అంతేకాక, తనను అడ్డుకున్నా, తనపై కేసులు పెట్టినా తాను భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నాయకులుగా ప్రజల అభిప్రాయాన్ని వినిపించడం తాము చేసే పని మాత్రమేనన్నారు.

# బరాబర్ పింక్ బుక్కులో వాళ్ల పేర్లను రాసుకుంటాం

మొదటిపేజీ తరువాయి

అధికారులను, నాయకులను ఉపేక్షించమని స్పష్టం చేశారు. "వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా భయపడేది లేరు ఇక్కడ," అని కవిత ఘాటు వ్యాఖ్య చేశారు. "మాట తప్పడమే, మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం" అంటూ ఆమె విమర్శించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ పంచి ఓట్లు సాధించారని, కానీ ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.

"గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ," అని కవిత విమర్శించారు. "ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలి," అంటూ ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. చివరిగా, "ప్రతి ఇంటి నుంచి ఒక్కరు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తప్పకుండా రావాలి," అని పిలుపునిచ్చారు.

# గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా చలివేంద్రాల ఏర్పాటు..

- గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటుతో వేసవి దాహం తీర్చేందుకు చర్యలు
- సీతక్క ఆదేశాల మేరకు పీఆర్ఆర్డీ 8090 చలివేంద్రాలు ఏర్పాటు
- ప్రత్యేక నిధుల కేటాయింపుతో తాగునీటి సమస్యలకు పరిష్కారం

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

వేసవి దాహాన్ని తీర్చేందుకు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పీఆర్ఆర్డీ) శాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, మండల కేంద్రాల్లో భారీ సంఖ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8,090 చలివేంద్రాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. వేసవి కాలంలో పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టబడ్డాయి.

మంత్రి సీతక్క స్పష్టమైన ఆదేశాలతో పీఆర్ఆర్డీ అధికారులు గ్రామాల నుంచీ రద్దీ ప్రాంతాల వరకు ప్రతి చోట చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు విరివిగా ఈ సేవలను వినియోగించుకుంటుండగా, మంత్రి సీతక్క విస్తృతంగా చలివేంద్రాల ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా పీఆర్ఆర్డీ శాఖ ముందస్తుగా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలోని 31 జిల్లాల కలెక్టర్లకు ఒక్కో జిల్లాకు రూ. కోటి చొప్పున పీఆర్ఆర్డీ సొంత నిధుల నుండి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధులను అత్యవసర తాగునీటి అవసరాల కోసం ఖర్చు చేయాలని, మిషన్ భగీరథ నుండి నీరు అందని సందర్భాల్లో ప్రజలకు సమస్యలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గతంలో ఫైనాన్స్ శాఖ నుండి ప్రత్యేక నిధుల మంజూరుపై అనుమతులు ఇచ్చినప్పటికీ, వాస్తవంగా నిధుల విడుదల జరగలేదని అధికారులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం పీఆర్ఆర్డీ సొంత నిధుల ఆధారంగా తక్షణ అవసరాలను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ వేసవిలో గ్రామీణ ప్రజలకు తాగునీటిలో ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పీఆర్ఆర్డీ స్పష్టం చేసింది.

# మాతో కలిసి నడవండి.. బహుజన శక్తిని చాటి చెప్పండి

- సంక్షేమం , సామాజిక న్యాయం.. కాంగ్రెస్ పాలనలో చారిత్రాత్మక మార్పులు
- బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ దేశానికి మార్గదర్శకాలు
- బీఆర్ఎస్-బీజేపీ కుట్రలకు ప్రజలు బలి కాదన్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం కోసం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాల గురించి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పథకాలను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారని ఆయన ఉద్ఘాటించారు.

భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "మేము 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, 8 వేల కోట్లతో యువతకు అవకాశాలు, సన్న ధాన్యంపై రూ.500 బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొస్తున్నాయి," అని అన్నారు.

సంక్షేమం ఒక ఎత్తైతే, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాలు మరో ఎత్తని ఆయన పేర్కొన్నారు. "ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన వంటి అంశాలను మేము పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత దశాబ్దాలుగా ఎందరో గొప్ప నాయకులు సాధించలేనివి. మన ప్రభుత్వం ధైర్యంగా, అందరితో చర్చించి, పారదర్శకంగా ఈ లక్ష్యాలను నెరవేర్చింది," అని విక్రమార్క గర్వంగా చెప్పారు.

ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ మొదలైందని ఆయన అభిప్రాయపడ్డారు. "ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించాం. ఇది సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ చేసిన గొప్ప అడుగు," అని ఆయన వివరించారు.

కాంగ్రెస్ పార్టీ గతంలో భూసంస్కరణల వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని, అందుకే దేశంలో సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిందని విక్రమార్క గుర్తు చేశారు. అయితే, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి నిర్ణయాలు గతంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలకు రుచించడం లేదని ఆయన విమర్శించారు. "ఈ నిర్ణయాలు వారి అస్తిత్వానికే సవాల్ విసురుతాయి. అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తూ, ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చిత్రీకరిస్తున్నాయి," అని ఆయన ఆరోపించారు.

కంచ గచ్చిబౌలి వివాదంపై కూడా ఆయన స్పందిస్తూ, "కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి అసత్య ప్రచారం చేస్తున్నాయి. వారు ఏనుగులు, పులులు తిరుగుతున్నాయని చెప్పినా, ప్రజలు సత్యాన్ని గుర్తిస్తారు," అని వ్యాఖ్యానించారు.

చివరగా, బహుజన వర్గాలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. "బీసీ కుల సర్వే మీ కోసం, మీ హక్కుల కోసం కాంగ్రెస్ చేసింది. మాతో కలిసి నడవండి, బహుజన శక్తిని చాటి చెప్పండి," అని ఆయన కోరారు.

# అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా?

నేను పెట్టిన పోస్ట్ కు కట్టుబడి ఉన్నా..

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మీడియాతో జరిగిన చిట్ చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే కాన్సెప్ట్‌కి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU) పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు.

అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. యూనివర్సిటీ అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదారాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్‌ల్లో ఫ్లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. HCU లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్దం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టంపై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు.

ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమీ నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటుందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బొరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదారాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.



# దుబాయ్‌లో దారుణం.. పాకిస్తానీ చేతిలో తెలంగాణకు చెందిన ఇద్దరు హత్య

**దుబాయ్ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

దుబాయ్ నగరంలో జరిగిన ఓ హృదయవిదారక ఘటన కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మత విద్వేషం కారణంగా ఒక పాకిస్తానీ వ్యక్తిచే దారుణంగా హత్య చేయబడ్డారు. ఈ ఘటన దుబాయ్‌లోని ఓ ప్రసిద్ధ బేకరీలో గత శుక్రవారం చోటుచేసుకుంది. ఇక హత్యకు గురైన వ్యాకుతుల వివరాలు చూస్తే..

నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన ప్రేమ్ సాగర్ (40) అనే వ్యక్తి దుబాయ్‌లో గత ఆరు సంవత్సరాలుగా జీవనోపాధి కోసం పనిచేస్తున్నారు. మోడ్రన్ బేకరీ అనే హోటల్‌లో పనిచేస్తున్న ఆయన, ఏడాదిన్నర క్రితం స్వదేశానికి వచ్చిన తరువాత తిరిగి దుబాయ్ వెళ్లారు. అదే బేకరీలో పనిచేస్తున్న పాకిస్తాన్‌కు చెందిన ఓ వ్యక్తి ప్రేమ్ సాగర్‌పై కత్తితో దాడి చేసి హత్య చేసినట్టు సమాచారం. అతడిని వెనుక నుండి కత్తితో దాడి చేసినట్టు అక్కడి బంధువుల ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది.

అంతేకాకుండా ఈ దాడిలో నిజామాబాద్ జిల్లా వ్యక్తి శ్రీనివాస్ కూడా మృతి చెందాడు. అలాగే మరొక ఇద్దరు తెలుగువారు గాయపడ్డట్టు సమాచారం. మత విద్వేషంతో పాకిస్తానీ వ్యక్తి వీరిపై దాడి చేసినట్టు అర్థమవుతోంది. దాడి అనంతరం పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేయడంతో అక్కడి స్థానికులను, అక్కడ పనిచేస్తున్న భారతీయులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ప్రేమ్ సాగర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషాదకర సమాచారం కుటుంబానికి ఇప్పటివరకు అధికారికంగా తెలియజేయలేదని తెలుస్తోంది. అటు, దుబాయ్ పోలీసులు పూర్తి విచారణ అనంతరం మృతదేహాన్ని స్వదేశానికి పంపిస్తారని సమాచారం.

# "పార్టీ మారే ప్రసక్తే లేదు"

- ఊహగానాలకు బ్రేక్ వేసిన జీవన్ రెడ్డి
- "నా సీనియారిటీకి గౌరవం లేదు, కానీ కాంగ్రెస్‌నే వదలను" – అసంతృప్తి వెలిబుచ్చిన జీవన్
- "చివరి 40 ఏళ్ళుగా నేను అంటే కాంగ్రెస్" – తన పాత్రను గుర్తుచేసిన జీవన్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారుతారన్న ఊహగానాలను కొట్టి పడేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి... వి. హనుమంత్ రావు తర్వాత పార్టీలో నేనే సీనియర్ అని ఆయన తెలిపారు. అంతేకాకుండా... జానారెడ్డి కూడా నా తర్వాత పార్టీ లో నాలుగు సంవత్సరాల తర్వాత చేరాడని, పార్టీలో భిన్న అభిప్రాయాలు ఉండొచ్చు పార్టీని వీడనని ఆయన తెలిపారు. నేను అసంతృప్తితోనే ఉన్నాను నా సీనియారిటీకి తగిన గౌరవం లభించలేదు కాబట్టి అసంతృప్తితోనే ఉన్నానని, 2014లో మూడు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నేనొక్కడినే శాసనసభ్యుడిని అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలు కాంగ్రెస్ అంటే నేను.. నేను అంటే కాంగ్రెస్ గా పార్టీ ని బలోపేతం చేశా అని ఆయన వెల్లడించారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ నిరంకుశ ప్రజాస్వామ్య పాలన లో నేను ఎమ్మెల్యేగా,ఎమ్మెల్సీగా ఒంటరిగా పోరాడానని, పార్టీ ఆలోచన మేరకు రెండుసార్లు కేసీఆర్ పై పోటీ చేశానన్నారు. రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు లు మంత్రి పదవులు ఆశించడం లో తప్పు లేదన్నారు జీవన్ రెడ్డి.

# కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

కులగణన , బీసీ రిజర్వేషన్ల బిల్లులకు సహకరించిన గవర్నర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు చెప్పారు. మంగళవారం నోవాటెల్‌లో సీఎల్పీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గరకు వెళ్ళిందని.. ఇటీవల సుప్రీంకోర్టు కూడా రెండు నెలల్లో విషయాన్ని తేల్చాలని చెప్పింది.. తప్పకుండా సానుకూల తీర్పు వస్తుందని నమ్ముతున్నట్లు మంత్రి తెలిపారు. శాసనసభలో బీసీల రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయని గుర్తుచేశారు. కులగణన సర్వేను లక్ష మంది ఉద్యోగులతో నిర్వహించామని.. న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సమాచార సేకరణ జరిగిందని చెప్పారు. ఈ అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ప్రజలంతా కాంగ్రెస్ చేస్తున్న కార్యక్రమాలపై చర్చించుకునేలా చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే బీసీల రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. రాహుల్ గాంధీ కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారని అన్నారు.

# ఎంపీ చామలకు సీఎం రేవంత్ సీరియస్ వార్నింగ్..

- మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ కట్టుదిట్టమైన హెచ్చరిక
- నియోజకవర్గ ప్రాజెక్టులకు సీఎం నుంచి పూర్తి మద్దతు హామీ
- పార్టీ విజయంపై రేవంత్ రెడ్డి ఫోకస్ – ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్! ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. ఇటీవల ఎంపీ చామల, రోజుకొకరిని మంత్రిగా ప్రకటిస్తూ వస్తున్న వ్యాఖ్యలు పార్టీకి మంచి పేరు తీసుకురావని సీఎం హెచ్చరించారు. మంత్రి వర్గ విస్తరణ విషయంలో అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని, ఈ అంశంపై ఇకపై ఎవరూ మాట్లాడొద్దని రేవంత్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యేల సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ లక్ష్యాలను స్పష్టంగా వివరించారు. "మన ప్రధాన లక్ష్యం రెండోసారి అధికారంలోకి రావడం. అందుకు అనుగుణంగా అందరూ పని చేయాలి. నియోజకవర్గాల్లో పట్టు సాధించడమే మన ఫోకస్," అని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలకు సీఎం ఓ కీలక సూచన కూడా చేశారు. "మీ నియోజకవర్గంలో గెలవడానికి కావాల్సిన ప్రాజెక్టులు తెచ్చుకోండి. వాటిని పూర్తి చేయించే బాధ్యత నేను తీసుకుంటా," అని హామీ ఇచ్చారు.

అంతేకాదు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సీఎం సూచించారు. "మీరు పర్యటనలు ముగించాక, నాతో అపాయింట్‌మెంట్ తీసుకుని మాట్లాడొచ్చు. ప్రతి నియోజకవర్గ అవసరాలను పరిశీలిస్తా," అని రేవంత్ అన్నారు.

మంత్రి వర్గ విస్తరణపై అధిష్ఠానం ఇప్పటికే చర్చలు జరిపిందని, ఈ విషయంలో ఎవరూ ఊహాగానాలు చేయొద్దని సీఎం గట్టిగా చెప్పారు. ఎంపీ చామల వంటి నాయకులు ఇలాంటి ప్రకటనలు చేయడం వల్ల పార్టీ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని, ఇకపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో చూపిన నాయకత్వం, పార్టీని గెలిపించడంపై ఫోకస్ చేసిన తీరు ఎమ్మెల్యేల్లో ఉత్సాహాన్ని నింపినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మరోసారి అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే కష్టపడాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ సమావేశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# కేసీఆర్ సూచనతోనే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు

**మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. ''భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారు'' అని పొంగులేటి వ్యాఖ్యానించారు.

**కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు.. కుట్రకోణంగా భావిస్తున్నాం: ఆది శ్రీనివాస్**

భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# రాష్ట్ర విపత్తుగా వడదెబ్బ..
## మరణిస్తే 4 లక్షల ఎక్స్‌గ్రేషియా..!

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు, వడగాలులు తీవ్రంగా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో వడదెబ్బ (Heat Stroke) కారణంగా ప్రాణాలు కోల్పోతున్న సంఘటనల నేపథ్యంలో, ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడదెబ్బను "రాష్ట్ర విపత్తు"గా పరిగణిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. 4 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఇంతకుముందు వడదెబ్బతో మృతి చెందిన వారి కుటుంబాలకు 50 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా మాత్రమే అందించబడుతోంది. అయితే, ఇప్పుడు రాష్ట్ర విపత్తు సహాయ నిధి కింద ఆ మొత్తాన్ని రూ.50 వేలు నుండి రూ.4 లక్షలకి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.

ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వడగాలుల ప్రభావం నుంచి రక్షించుకోవడానికి స్థానిక అధికారులు జారీ చేసే ఆరోగ్య సూచనలను ఖచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేసింది. ఎండలో ఎక్కువ సమయం గడపకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. వడదెబ్బ ప్రభావం గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి, సంబంధిత ఆరోగ్య శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నాయి. గ్రామ స్థాయి నుండి నగరాల వరకూ ఈ అవగాహన చర్యలు కొనసాగనున్నాయి. ఈ చర్యల ద్వారా ఎండల కారణంగా ప్రాణ నష్టాన్ని నివారించడమే కాక, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ ఏప్రిల్ 15(సిద్దిపేట పవర్):**

బల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు.

''ఢిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు'' అని శ్రీధర్‌బాబు అన్నారు.

# కాంగ్రెస్‌లో కాక రేపిన జానా లేఖ..

# మళ్లీ అటకెక్కిన క్యాబినెట్ విస్తరణ

- జానారెడ్డి షాక్.. విస్తరణకు బ్రేక్!
- ఫలించని అధిష్ఠానం 4+2 ఫార్ములా
- ముసలం పుడుతుందని సంకేతాలు
- గళం విప్పుతున్న ఆశావహ నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (సిద్దిపేట పవర్):** రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ రేపో మాపో అనుకుంటున్న దశలో మరోసారి వాయిదా పడటంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఉడుము మూతికి తేనె పూసి కొండలు ఎక్కించినట్టుగా.. 4+2 ఫార్మలా మంత్రివర్గ విస్తరణతో ఔత్సాహికులను ఊరడిద్దామనుకున్న అధిష్ఠానానికి ఆశాభంగమే ఎదురైంది. సీనియర్ నేత జానారెడ్డి అధిష్ఠానానికి లేఖ కారణంగానే విస్తరణ ప్రక్రియకు బ్రేకులు పడినట్టు భావిస్తున్నారు. ఆ లేఖలో ఏం రాశారో కచ్చితంగా బయటకు రాలేదుగానీ, దాని ప్రభావం మాత్రం గట్టిగానే కనిపిస్తున్నది. కసరత్తు లేకుండా కూర్పు జరిగితే ప్రభుత్వ మనుగడ ప్రమాదంలో పడటం ఖాయమని ఆయన హెచ్చరించి ఉంటారని గాంధీభవన్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**వేర్వేరుగా జాబితాలు**

మంత్రివర్గంలో ఆరు స్థానాలు ఖాళీ ఉండగా దాదాపు 30మంది ఔత్సాహికులు పోటీపడుతున్న విషయం తెలిసిందే. అధిష్ఠానం దూత మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చి దాదాపు 20రోజులు ఇక్కడే మకాం వేసి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆమె నుంచి అందిన సిగ్నల్ మేరకే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో కూర్పుపై చర్చించి వచ్చారు. ఈ నలుగురిలో ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు కలిసి ఒక జాబితా, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వేర్వేరుగా చెరో జాబితా కాంగ్రెస్ అధిష్ఠానానికి ఇచ్చినట్టు తెలిసింది.

జానారెడ్డి లేఖలో ఏముందో..

నల్లగొండ జిల్లా నుంచి ఒక్క రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వటం వలన ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్‌రావుకు, వరంగల్ జిల్లా నుంచి దొంతి మాధవరెడ్డికి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డికి చెక్ పెట్టినట్టు అవుతుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఇది నూటికి నూరుపాళ్లు ముఖ్య నేత రాజకీయ వ్యూహమేనని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పార్టీ సీనియర్ నేత జానారెడ్డి రాసిన లేఖ ఆ పార్టీలో కాకరేపుతున్నది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు అసలు మంత్రివర్గంలో ప్రాధాన్యం లేకుండా పోయిందని, ఈ రెండు జిల్లాలు రాష్ట్రంలో ప్రధానమని ఆయన లాజికల్ పాయింట్ లేవనెత్తారట. కానీ ఈ ఒక్క పాయింట్‌తోనే పార్టీలో ఇంత వేడి పుడుతున్నదంటే కాంగ్రెస్ నేతలు ఎవరూ నమ్మటం లేదు. కొత్త మంత్రులను ప్రమాణ స్వీకారానికి పిలుద్దామని డేట్ ఫిక్స్ చేసుకున్న అధిష్ఠానం జానారెడ్డి ఇచ్చిన షాక్‌తో.. విస్తరణకు బ్రేక్ వేసిందంటే లేఖలో ఇంకేదో ప్రస్తావించి ఉంటారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు అనుమానిస్తున్నాయి.

**ఒక్క గొడుగు కిందికి అసంతృప్తవాదులు**

మంత్రి పదవులకు ఆశపడి గోడ దూకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎవరూ పట్టించుకోలేదని, వారి చేత రాజీనామా చేయించి, ఉప ఎన్నికలకు



వెళ్లకుండా ఉండటమే వారికి లభించే గొప్ప పదవి అన్నట్టు పరిస్థితి ఉన్నదనే ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో అసంతృప్తివాదులు అంతా ఒక్క చోట కలిస్తే 20 మంది అవుతున్నారని ఢిల్లీ కాంగ్రెస్‌కు నివేదికలు అందినట్టు తెలిసింది. దీనితోపాటు దక్షిణ తెలంగాణకు చెందిన కీలక నేత ఒకరు పార్టీ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఆయనకు అత్యంత ఆప్తునిగా గుర్తింపు ఉన్న ఓ మంత్రిని కూడా తొలగిస్తారనే ప్రచారం నేపథ్యంలో ఆయన ఈ అందరిని ఒక చోటకు తీసుకువచ్చే అవకాశం ఉందని సొంత నిఘా వర్గాలు హెచ్చరించినట్టు తెలిసింది.మరోవైపు సుదర్శన్‌రెడ్డి పేరు తెరమీదకు రావటంతో నర్సంపేట ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నేత దొంతి మాధవరెడ్డి ఢిల్లీ వెళ్లారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. ఇంకోవైపు తన భార్యకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఊరుకునేది లేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మెట్టు దిగకుండా గట్టి పట్టుదలతో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో క్యాబినెట్ విస్తరణను వాయిదా వేయడమే మేలు అని అధిష్ఠానం భావిస్తున్నట్టు సమాచారం.'మంత్రివర్గంలో నాకు చోటు లేకుంటే.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసినట్టే. ఆదివాసీలకు, పార్టీ కార్యకర్తలకు ఊపిరిగా నిలిచిన నాకే అన్యాయం చేస్తారా? పదేండ్లు పార్టీని కాపాడుకుంటే ఇదేనా మాకిచ్చే గౌరవం. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు కావాలా? అలా ఇస్తానంటే కుదరదు.

## రజతోత్సవ సభ కు కూలీ పని చేసిన

# యువతజన విభాగం..

**సిద్దిపేట పవర్** బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారి పిలుపు మేరకు సిద్దిపేట నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణం లో గౌరీ మిర్చి బండివద్దఈనెల 27వ తేదీన భారత రాష్ట్ర సమితి చలో వరంగల్ కేసీఆర్ భారీ బహిరంగ సభకు నిధి సేకరణలో భాగంగా ఈరోజు సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని గౌరీ మిర్చి బండి వద్ద సిద్దిపేట నియోజకవర్గం సంబంధించిన యువకుల ఆధ్వర్యంలో ఒక్కరోజు కూలీలుగా పనిచేయడం జరిగిందని తెలిపారు, ఇట్టి పనికి గాను గౌరీ బండి యజమాన్యం ₹3000 ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంకి మంచి స్పందన రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మ రజినీకాంత్ రెడ్డి అదేవిధంగా పట్టణ అధ్యక్షుడు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పేర్క బాబు, ఆకుబత్తిని రాము, సామల సాయి ప్రేమ్, బెల్లం కొండ వెంకట్, కర్రోళ్ల సతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది..

# మీ పార్టీని మీరు సక్క బెట్టుకోండి..

**సిద్దిపేట పవర్** ప్రజలు అనుకున్నదే నేను మాట్లాడాను : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికాంగ్రెస్ ప్రభుత్వ 16 నెలల పాలనపై ప్రజలు ఈసడించుకుంటున్నారని.. అదే విషయాన్ని నేను మాట్లాడితే మంత్రులు వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.తొగుటలో తాను చేసిన వ్యాఖ్యలపై ఆయన ఇవాళ వివరణ ఇచ్చారు. ఎక్కడికి వెళ్లినా హరిగోస పడుతున్నారని సామాన్య ప్రజలతోపాటు దేశ ప్రధాని సైతం కాంగ్రెస్ పాలనపై పెదవి విరుస్తున్నారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అడవులపై కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లు నడిపిస్తున్నారని పేర్కొన్నారని తెలిపారు.కాంగ్రెస్ హయాంలో రియల్ ఎస్టేట్ కుంటుపడి పోయిందని, ఆపద వొస్తే నాలుగు గుంటలు అమ్ముకుందాం అనుకున్నా.. ఎవరూ కొనడం లేదన్నారు.. అనుకున్న పనులు కావడం లేవని, ప్రభుత్వం ఎప్పుడు పోతే అప్పుడు బాగుండు అని సామాన్య ప్రజలతోపాటు, పారిశ్రామిక వేత్తలు, రియల్టర్లు, రైతులు కోరుకుంటున్నారని తాను పేర్కొనడం జరిగిందన్నారు.10 మంది ఎమ్మెల్యేలను గుంజుకున్నారు..బీఆర్ఎస్ ప్రభుత్వం రావడానికి సబ్బండ వర్ణాలు సహకరించ



డానికి ముందుకు వస్తున్నరన్నారు.. మీ ఎమ్మెల్యేలను కొనాల్సిన అగత్యం మాకు పట్టలేదని, మీకు మీ ఎమ్మెల్యేల మీద నమ్మకం లేకనే మా బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలను గుంజుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు.. కేసీఆర్‌కు తానే కాదు బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఆత్మలుగానే ఉంటారని, గతంలో కేసీఆర్ ఆత్మగా ఉన్న పొంగులేటి.. నేడు మంత్రి అయ్యాడని ఆయన విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.



## మంజీరా నదిలో ఇసుక అక్రమ రవాణా

**సిద్దిపేట పవర్** మండలంలోని మంజీరా నది, చెరువులలో అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సింధూజ, ఆర్ఐ సునీల్ సింగ్ చౌహన్ హెచ్చరించారు. సోమవారం రాత్రి మండలం పరిధిలోని చందూర్ గ్రామ శివారులో ఉన్న మంజీరా నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు.అలాగే సోమక్కపేట శివారులో సామ్యా తండాలో అనుమతి లేకుండా ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను ఆర్ఐ పట్టుకున్నారు. అనంతరం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ యజమాని చందూర్ గ్రామానికి చెందిన మద్దూరి లక్ష్మయ్యకు రూ.10 వేలు, సామ్యా తండాకు చెందిన భిక్షపతి నాయక్‌కు రూ.5 వేలు జరిమానా వేసినట్లు తెలిపారు.చిలిపిచెడ్ మండలంలో ఎక్కడైనా.. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక, మట్టిని తరలిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ సింధూజ హెచ్చరించారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు నమోదు

**సిద్దిపేట పవర్** రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట రాజగౌడ్ అన్నారు. ఇవాళ తన కార్యాలయంలో సీఐ విలేకరులతో మాట్లాడుతూ.. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడంతో విలువైన ప్రాణాలకు కారణం రైతులే అవుతారని పేర్కొన్నారు.ఇకపై ధాన్యం రోడ్లపై కనిపిస్తే ధాన్యాన్ని నేరుగా పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తామన్నారు. ధాన్యం ఆరబోసిన వ్యక్తులపై కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం ఆరబోయడం వల్ల వాహనాలు పల్టీ కొట్టడంతో బైకర్లు, ఇతర వాహనదారులు మృతి చెందడం జరుగుతుందని అన్నారు. రైతులు అందుకోసం ధాన్యం ఆరబోయడం ఇకనైనా మానుకోవాలన్నారు



## పసుపు @రూ.15 వేలు.. ఈ సీజన్‌లో ఇదే రికార్డు



**సిద్దిపేట పవర్** పచ్చ బంగారంగా పిలుచుకునే పసుపునకు ఇప్పుడిప్పుడే మార్కెట్‌లో ధర పరుగులు తీస్తున్నది. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం పసుపునకు పలికిన ధరలిలా ఉన్నాయి. పసుపు కాడి (కొమ్ము) రకానికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.15 వేలు, కనిష్ఠంగా రూ.9,111, గోళ (మండ) రకానికి గరిష్ఠంగా రూ.13,388, కనిష్ఠంగా రూ.9,002, చూర రకానికి గరిష్ఠంగా రూ.10,511, కనిష్ఠంగా రూ.7,796 ధర పలికింది. కాగా కాడి, గోళ రకాలకు ఈ సీజన్‌లో ఇప్పటి వరకు పలికిన ధరల్లో ఇదే అధికం కావడం విశేషం. అయితే, ఇవే ధరలు కొనసాగుతాయా? మళ్లీ తగ్గుముఖం పడుతాయా? అనేది ప్రశ్నార్థకమే. ఇప్పటికే రైతుల దగ్గరి నుంచి 80 శాతానికి పైగా పసుపు అమ్మకం జరిగి వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోయింది. రైతుల నుంచి భారీ ఎత్తున పసుపు విక్రయానికి తెచ్చిన సమయంలో కనీస గిట్టుబాటు ధర లభించడం లేదని పలు మార్లు రైతులు రోడ్డెక్కిన విషయం తెలిసిందే. మెజార్టీ శాతం పసుపు అమ్మకం పూర్తయ్యాక ధర పెరగడం వల్ల ఒరిగే ప్రయోజనం లేదనే వాదన చాలా మంది రైతుల నుంచి వినిపిస్తోంది. కాగా, మంగళవారం మార్కెట్‌కు 857 క్వింటాళ్ల పసుపు విక్రయానికి వచ్చిందని, ఇప్పటి వరకు మార్కెట్‌లో మొత్తం 45,386 క్వింటాళ్ల పసుపు కొనుగోళ్లు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

# ఏ ఎన్నికలు వచ్చినా వార్ వన్ సైడే..

**సిద్దిపేట పవర్** ఈ నెల 27వ తేదిన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు ప్రతి పల్లె నుంచి తరలి వెళ్దామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడారు.లై పల్లెలో గులాబీ జెండా ఎగుర వేయాలని, వారం రోజుల్లో గ్రామాలు, పట్టణాలలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. పార్టీ ఇచ్చిన పిలుపును నూటికి నూరు శాతం విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16 నెలలు అవుతున్నా అభివృద్ధి శూన్యమన్నారు. ఎక్కడ చూసినా కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయన్నారు.ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా వార్ వన్ సైడే ఉందన్నారు. వరంగల్ సభకు బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల అంజనేయులు, కో కన్వీనర్లు జుబేర్, కృష్ణాగౌడ్, మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.




# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సిద్దిపేట పవర్** అగ్ని ప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జహీరాబాద్ అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాస్ అన్నారు. జాతీయ అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఇవాళ జహీరాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌లో అగ్నిమాపక వారోత్సవాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు వేసవికాలంలోనే జరుగుతాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు 101, 102 నంబర్లను సంప్రదించాలన్నారు.అనంతరం అగ్నిమాపక సిబ్బంది ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక అధికారులు, సిబ్బంది సలీం, పవన్, రామకృష్ణ, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ వేడుకకు ఆటోడ్రైవర్ల విరాళం అందజేత

**సిద్దిపేట పవర్** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ పరిధి వివిధ అడ్డాల నాయకులు, సభ్యులు రూ. 50వేల విరాళాన్ని ప్రకటించారు. మంగళవారం గోదావరిఖని పట్టణంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు నగదును అందజేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎంగా కేసీఆర్ రాష్ట్రంలోని ఆటోడ్రైవర్లను కడుపులోకి పెట్టుకోని కాపాడారని, అండగా నిలిచారని కొనియాడారు.కాంగ్రెస్ పాలనలో ఆటోవాలాల పరిస్థితి ఆగమైందని, బతుకులు రోడ్డున పడ్డాయన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు నీలారపు రవి, రేణిగుంట్ల సురేశ్, ఆయుధాల సదానందం, పసుపుల విజయ్‌కుమార్, మాతంగి సురేశ్, కనుకుంట్ల రాజేందర్, నారమల్ల అనిల్, నేతగాని శ్రీనివాస్, అన్నారపు నరేందర్, రాచర్ల రవీందర్ ఉన్నారు.



# భూభారతి చట్టంపై రెండు మండలాల చొప్పున అవగాహన సదస్సులు

**సిద్దిపేట పవర్** భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. ఇవాళ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో భూభారతి చట్టం, జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణ తీరుపై అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతిలో.. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకుగాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు.ఈ చట్టంపై ప్రతీ రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో 6 రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరప్రతంపై ముద్రించాలన్నారు.

**ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి..**

ఆర్ఓఆర్ తప్పుల సవరణ, సెక్షన్4, 5, 7 ల గురించి అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. అలాగే జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, నిర్వాహకులు ప్రతీ రోజు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయన్నారు.అకాల



వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోనే పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అర్రపమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యకమంలో డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూపాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొలుపుల నవీన్ కుమార్‌కు దళిత రత్న అవార్డు

**సిద్దిపేట పవర్** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం దొమ్మాటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొలుపుల శ్రీనివాస్ తనయుడు కొలుపుల నవీన్ కుమార్‌కు దళిత రత్న అవార్డు దక్కింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితుల్లో అట్టడుగు వర్గాలకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రటించినట్లు తెలిపారు.ఈమెరకు రవీంద్రభారతిలో ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం, ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు, రామచంద్రం గారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తన యొక్క భాద్యతను మరింత పెంచిందన్నారు. అవార్డును మా నాన్నగారి సేవకి అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు. ఇకపై దళితుల్లో అత్యంత వెనుకబడ్డ కులాల హక్కులకోసం నిరంతరం కృషిచేస్తానని తెలిపారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ గులాబీ సేన రెడీ..

- **శ్రేణులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు దిశానిర్దేశం**

**సిద్దిపేట పవర్** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ (BRS) రజతోత్సవ సభకు జహీరాబాద్ నియోజవర్గంలోని గులాబీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలోని కోహీర్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండల పట్టణాల్లో ముఖ్యనాయకులు, కార్యకర్తలు సమావేశాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కొన్నింటి మాణిక్ రావు వరంగల్ సభను విజయవంతం చేసేలా నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి పల్లె నుంచి వెళ్లడానికి నాయకులు గ్రామస్థాయిలో సమావేశం నిర్వహించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సభను విజయంవతం చేసేలా జహీరాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు వాల్ రైటింగ్స్ రాసి ప్రారంభించారు.

**మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్న జనాలు**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను




నెరవేర్చడంలో విఫలమైంది. రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం ఇతర పథకాల అర్హులైన వారికి అందుకే పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ సభకు గ్రామాల నుంచి జనం వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నారు. నియోజక వర్గం లో బీఆర్ఎస్ పటిష్టంగా ఉంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత నాయకులు పార్టీ వెన్నంటే ఉంటూ అధిష్టానం సూచనల మేరకు ప్రభుత్వ వ్యతరేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇంటి పండగల భావించి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వెళ్ళేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ నాయకులు నామ రవి కిరణ్, యాకూబ్, మొహీజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు



## వరంగల్ సభ తర్వాత రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది

**: ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

**సిద్దిపేట పవర్** బీఆర్ఎస్ వరంగల్ సభ తర్వాత రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం యాదాద్రి జిల్లా వలిగొండ మండలంలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నుంచి యాదాద్రి ఆలయం వరకు బీఆర్ఎస్వీ విద్యార్థులు పాదయాత్ర చేపట్టారు.ఈ పాదయాత్రను ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. వరంగల్ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుంది. సబ్బండ వర్గాలు కదిలి వస్తున్నాయ్. వరంగల్ సభ ఓ రేంజ్‌లో ఉంటుంది. బీఆర్ఎస్ ఏది చేసినా సంచలనమే. వరంగల్ సభ కూడా అలానే ఉంటుంది. ఇవ్వాళ అందరిలో చైతన్నాన్ని స్ఫూర్తిని నింపేలా బీఆర్ఎస్వీ విద్యార్థులు పాదయాత్ర చేపట్టారు. ఇవ్వాళ ప్రజలకు కష్టం వస్తే మా కేసీఆర్ ఉంటే బాగుండు అని అంటున్నారు. కేసీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు. ప్రతి రైతు మనసులో కేసీఆర్ వున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు.గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కనబడితే తన్ని తరిమేసే రోజులు వచ్చాయి. ఎక్కడికక్కడ ప్రజలను పీక్కోని తింటూ కాంగ్రెస్ నాయకులు బలిచారు. మంత్రులు అయితే కమిషన్లు తింటున్నారు. ప్రజల సొమ్మును, ప్రభుత్వం సొమ్మును దోచుకొని తింటున్నారు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, పార్టీ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి రూ.50 వేల విరాళం అందజేత

**సిద్దిపేట పవర్** పడమటికేశవపూర్ గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడికి రూ.50 వేల విరాళాన్ని మంగళవారం సామజిక సేవ కార్యకర్త జంగిటి విద్యనాథ్ అందించారు. గ్రామంలోని పేదలను ఆదుకోవడంలో ముందుంటానని అన్నారు. అదే విధంగా గ్రామీణ ఆరాధ్య దైవం ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. సంఘం సభ్యులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. సంఘటితంగా సమన్వయంతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, చల్ల సంతోష్ రెడ్డి, నరసింహ యాదవ్, అయిలయ్య గౌడ్, మల్లయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, ప్రసాద్ గౌడ్, రమేష్ గౌడ్, హరి గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గౌడ సంఘ ప్రతినిధులు విద్యనాథ్‌ను శాలువాతో సత్కరించారు.



## తాగు నీటి కోసం గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడించిన మహిళలు

**సిద్దిపేట పవర్** కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నారు. సాగు, తాగు నీరు కోసం అల్లాడిపోతున్నారు. బిందెడు మంచినీళ్ల కోసం మహిళలు మైళ్లదూరం ప్రయాణించిచాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొంది. తాజాగా మండలంలోని కందకుర్తిలో గ్రామంలో మంచి నీటి కోసం మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. అధికారుల తీరును ఎండగడుతు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాగునీటి సమస్య జఠిలంగా మారిన అధికారులు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజల కనీస కనీస సౌకర్యాలు కల్పించ లేకుండా పోతున్నారని మహిళలు మండిపడ్డారు. సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాగా, గ్రామ కార్యదర్శి నవీన్ మహిళల ఆందోళన గమనించి అక్కడి నుంచి జారుకోవడం గమనార్హం.



## రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలి

సిద్దిపేట పవర్ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వీలుగా ఇవాళ కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్, తొగర్‌పల్లి గ్రామాల్లో వద్ద కొనుగోలు కేంద్రాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ కార్పోరేషన్ చైర్మన్ నిర్మాలా జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఏ గ్రేడ్ రకం క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.2320, సాధారణ రకం రూ.2300. సన్నరకం వడ్ల కనీస మద్దతు ధర రూ. 2320, బోనస్ రూ. 500, మొత్తం 2820 కలిపి ప్రభుత్వం రైతుల ఖాతాలో జమచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని కొండాపూర్ మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## అప్పులు తీర్చలేక అన్నదాత బలవన్మరణం..

**సిద్దిపేట పవర్** అప్పుల బాధతో మరో రైతు మృతిచెందారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన బుల్లవేణి రాజయ్య (59) అనే రైతు చేసిన అప్పులు తీర్చే దారిలేక ఆదివారం సాయంత్రం ఆత్మహత్యయత్నం చేశారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం మరణించారు. వేసిన పంటలు ఎండిపోవడంతోపాటు సరైన గిట్టుబాటు ధర లేక అప్పులు పెరిగిపోయయని, ఎలా తీర్చాలనే మనోవేదనతో పురుగుల మందు తాగాడని రాజయ్య బంధువులు వెల్లడించారు. మృతునికి భార్యా, కొడుకు, కూతురు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వీరభద్రేశ్వర స్వామి వారి సేవలో ఎమ్మెల్యే

**సిద్దిపేట పవర్** కర్ణాటక, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని న్యాల్కల్ మండలం మరియంపూర్ గ్రామ శివారులోని శ్రీ వీరభద్రేశ్వర జాతర ఉత్సవాలకు కర్ణాటక తెలంగాణ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే వీరభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు ఇవాళ జహీరాబాద్ ఎమ్మెల్యే కొన్నింటి మానిక్ రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే మానిక్‌రావు పార్టీ శ్రేణులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు పలు పీఠాధిపతులు డాక్టర్ రాజశేఖర్ శివచార్య, సోమలింగ శివచార్య, ఈశ్వరయ్య స్వామి తదితరులు జాతర ఉత్సవాల్లో పాల్గొని వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు బసవరాజ్ వారిని ఘనంగా సన్మానించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# పక్కకు ఒరిగిన స్తంభాలు.. ప్రాణనష్టం జరిగితే కానీ పట్టించుకోరా!

**సిద్దిపేట పవర్** గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ అనేక సార్లు ప్రమాదాలు జరిగినా సంబంధించిన అధికారుల్లో చలనం రావడం లేదు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని పలు గ్రామాల్లో ఈ దుస్థితి నెలకొన్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రం శివారులోని పొలాల్లో సైతం గతంలో విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండి ప్రమాదాలు సంభవించినా అధికారులు వాటిని పునరుద్ధరించలేదు. విద్యుత్ స్తంభాలు సైతం ఒక పక్కకు ఒరిగిపోయి అస్తవ్యస్తంగా మారడంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోంది.కొన్ని పొలాల్లో విద్యుత్ తీగలు మరీ కిందకు వేలాడటంతో రైతులు పంట విత్తడం లేదు. కొందరు ధైర్యం చేసి విత్తినా కోత సమయంలో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో చేతికొచ్చిన పంటను పలువురు రైతులు వదులుకున్న సందర్భాలూ ఉన్నాయి. చేతికి అందే ఎత్తులోనే విద్యుత్ వైర్లు ఉండటంతో పొలాన్ని దున్నడానికి కూడా వీలు లేకుండా పోతోందని ఝరాసంగానికి చెందిన రైతు కుమ్మరి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మండల కేంద్రంలో ఓ మేకల కాపరి వేలాడుతున్న తీగల కిందికు వెళ్లి ప్రమాదానికి గురై మృతి చెందాడు. పలువురు రైతులు సైతం విద్యుత్ షాక్కు గురైన సంఘటనలు ఉన్నాయి. ఒక పక్కకు ఒరిగిన స్తంభాలను సరిచేసి వేలాడుతున్న తీగల వద్ద అదనపు స్తంభాలు వేస్తే సమస్య పరి ష్కారమవుతుందని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై అధికారులకు విన్నవిస్తే పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తీగలు చేతికందే ఎత్తులో ఉండటం వల్ల కొందరు రైతులు కర్రలను ఊతంగా పెట్టి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడుతున్నారు. అయితే, గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ వేయకపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇళ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు



చేపట్టడం లేదు. ముఖ్యంగా ఫెన్సింగ్ వైర్ లేకపోవడం వల్ల పశువులు మృత్యువాత పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విశ్రాంత ఉద్యోగి విరాళం

**సిద్దిపేట పవర్** ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని సూర్యాపేటకు చెందిన విశ్రాంత ఉద్యోగి, బీఆర్ఎస్ అభిమాని నరసింహ చారి సతీసమేతంగా వచ్చి జిల్లా పార్టీ కార్యాలయంలో రూ. 1016లను సభ నిర్వహణ కోసం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ ఏ కార్యక్రమం తలపెట్టినా మొదటినుంచి తమ వంతు సహాయ సహకారం అందిస్తున్నామని.. త్వరలోనే కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని చల్లగా చూడాలని, వారు మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నట్లు తెలిపారు.

